డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి


జెడ్సీతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీదేవి

కుషాయిగూడ: ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, కాప్రా సర్కిల్ అధికారులతో కలిసి చర్లపల్లిలో పర్యటించారు. మంగళవారం చర్లపల్లి శ్మశానవాటికను వారు సందర్శించారు. చర్లపల్లి శ్మశానవాటికలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మోడ్రన్ గ్రేవ్‌యార్డుల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని జెడ్సీని కోరామన్నారు. ముంపునకు గురవుతున్న సాయినగర్, కృష్ణారెడ్డినగర్, వీఎన్‌రెడ్డినగర్, శివసాయినగర్, కాలనీల సమస్యలను జెడ్సీ దృష్టికి తీసుకెళ్లి ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. కాప్రా సర్కిల్ అధికారులతో చర్చించి తగిన పరిష్కారం లభించేలా చూస్తానని హామీ ఇచ్చారు. కాప్రా సర్కిల్ డీసీ జగన్‌నాయక్, ఈఈ నాగేందర్, డీఈ బాలకృష్ణ, ఏఈ స్వరూప, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్‌రెడ్డి, పాండు ముదిరాజ్, విజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్: హబ్సిగూడ ఎన్‌జీఆర్‌ఐ 33/11 కేవీ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగిస్తున్న కారణంగా పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ గణేష్ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు హెచ్‌ఎంటీనగర్, బాపూజీనగర్, హైకోర్టుకాలనీ, కల్యాణపురి కాలనీ, సాయిదుర్గా కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఉప్పల్ భగాయత్ పరిధిలో..
ఉప్పల్ హెచ్‌ఎండిఏ లే అవుట్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

మల్లాపూర్: 33/11 కేవీ మల్లాపూర్ నోమా సబ్‌స్టేషన్ పరిధిలోని నర్సింహనగర్, నోమా టాకీస్ ఫీడర్ పరిధిలో విద్యుత్ ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని మల్లాపూర్ విద్యుత్ ఏఈ నాగరాజు తెలిపారు.

బోడుప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వినయ్‌కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సూర్యహిల్స్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

రామంతాపూర్ : ఇండోర్ సబ్‌స్టేషన్ పరిధిలోని మధురానగర్ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు వివేక్‌నగర్, మధురానగర్, ఆర్టీసీకాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని ఏఈ లావణ్య కోరారు.

మల్కాజిగిరి: వినాయకనగర్ సబ్‌స్టేషన్ 11 కేవీ దేవీనగర్ ఫీడర్ పరిధిలో బుధవారం మరమ్మతుల కారణంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా కృపా కాంప్లెక్స్, శ్రీకృష్ణనగర్, సీతారాంనగర్, సైనిక్‌నగర్, రాంబ్రహ్మనగర్, దేవీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సుమన్‌క్రిస్టినా తెలిపారు.

ఆనంద్‌బాగ్ సబ్‌స్టేషన్ 11 కేవీ ఎస్‌ఎండీసీ కాలనీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఎస్‌ఎండీసీ కాలనీ, షిరిడీనగర్, రాంచంద్ర ఎన్‌క్లేవ్, సీఫెల్ కాలనీ, కల్యాణ్‌నగర్, బ్యాంక్ కాలనీ, తాళ్లబస్తీ, ఇక్రిసాట్‌కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

మేడిపల్లి: 11కేవీ బుద్ధానగర్ పీఅండ్‌టీ ఫీడర్ 33/11కేవీ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మత్తుల కారణంగా 11కేవీ పీఅండ్‌టీ కాలనీ ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ హరినాథ్ సగ్గు ఓ ప్రకటనలో తెలిపారు.

వైద్యుల సలహాతోనే మందులు వాడాలి

రామంతాపూర్ : అర్హత గల వైద్య నిపుణుల సలహాలతోనే యాంటిబయోటిక్స్ వాడాలని సొంత నిర్ణయాలు తీసుకుంటే అనారోగ్య సమస్యలు వస్తాయని పట్టణ ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డా. లక్ష్మీప్రియ అన్నారు. మంగళవారం వెంకట్‌రెడ్డినగర్ ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఆశావర్కర్లతో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ.. యాంటిబయోటిక్ మందులు మన శరీరంలో ఇన్ఫెక్షన్లు వ్యాధి కారక బ్యాక్టీరియా సూక్ష్మజీవులను అడ్డుకుని రోగనిరోధక శక్తిని పెంచుతూ.. ఆరోగ్యాన్ని అందిస్తుందన్నారు. రోగికి అంటు వ్యాధులు జలుబు ఇతర ఇన్ఫెక్షన్లు కలిగినప్పుడు వ్యాధి తగ్గే వరకు వైద్యులు సూచించిన విధంగానే వాడాలన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించండి


కార్పొరేటర్‌కు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

బోడుప్పల్: వాసవీనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కమిటీ ప్రతినిధులు 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేశ్‌యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వాసవీనగర్ కాలనీ కమిటీ నూతనంగా ఎన్నికైన సందర్భంగా కార్పొరేటర్‌ను కలిసి సత్కరించారు. అనంతరం కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. కాలనీ అధ్యక్షుడు మోహన్‌బాబు, ఉపాధ్యక్షుడు కిశోర్‌కుమార్, ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, కోశాధికారి సాయిగణేష్, మాజీ ప్రతినిధులు కోటేశ్వర్‌రావు, సహోదర్‌రెడ్డి తదితరులున్నారు.

బాక్స్‌డ్రైయిన్ పనుల పరిశీలన


ఇంజనీరింగ్ అధికారులతో కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ విమలాదేవి నగర్ నుంచి ఓల్డ్ మల్కాజిగిరి సరికొండ నర్సింహారెడ్డి గార్డెన్స్ వరకు బాక్స్‌డ్రెయిన్ నిర్మాణం నిర్దిత సమయంలో పూర్తి చేయాలని కార్పొరేటర్ శ్రవణ్ ఆదేశించారు. మంగళవారం బాక్స్ డ్రెయిన్ పనులను ఆయన పరిశీలించారు. సుమారు రూ. 2 కోట్లతో చేపట్టిన పనులు భజరంగ్ స్టోర్స్ నుంచి రాజీవ్‌నగర్ వరకు పూర్తయ్యాయన్నారు. రోడ్డు నిర్మాణం చేయకుండా వేరేచోట పనులు ప్రారంభించడం సరికాదన్నారు. ట్రాఫిక్ అధికారులతో చర్చించి డైవర్షన్‌తో పాటు పనులు పూర్తిచేసే గడువును పేర్కొంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించామన్నారు. ఈఈ లక్ష్మణ్, డీఈ మహేష్, ఏఈ నవీన్, వీఐ రమేష్, పవన్,రవి,స్వాతి పాల్గొన్నారు.


హెచ్‌బీకాలనీలో పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్లు శ్రీదేవి, స్వర్ణరాజ్


అల్వాల్‌లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి

దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆమె దేశానికి చేసిన సేవలు మరువలేనివని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు. గరిబీ హటావో అనే నినాదంతో దేశంలో పేదరికాన్ని రూపుమాపడానికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ప్రతి పేదవాడికి 'రోటీ కపడా మకాన్' అనే నినాదంతో న్యాయం చేసేందుకు ఎంతో కృషి చేశారని కొనియాడారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం.


ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో సురేష్‌యాదవ్


ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా పార్కు వద్ద..


నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

ఎంపీ ఈటలతో భేటీ

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్‌సింగ్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పలు సమస్యలను ఎంపీకి ఆయన వివరించారు. అనంతరం పలు పెండింగ్ పనుల వివరాలను వినతి పత్రం ద్వారా అందజేశారు. మాజీ ఎంపీ సోయం బాబురావు, కార్పొరేటర్ భీమ్‌రెడ్డి నవీన్‌రెడ్డి, సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, బండి శ్రీనివాస్‌గౌడ్, భూపేందర్ తదితరులున్నారు.

పరామర్శ


లక్ష్మారెడ్డిని పరామర్శించిన మైనంపల్లి

మల్కాజిగిరి: ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మల్కాజిగిరికి చెందిన జర్నలిస్ట్ లక్ష్మారెడ్డిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సూర్య ఆస్పత్రిలో పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును లక్ష్మారెడ్డిని, చికిత్స గురించి డాక్టర్ జగదీష్‌బాబును అడిగి తెలుసుకున్నారు. లక్ష్మారెడ్డికి తక్షణ సాయంగా రూ.50 వేలు అందజేశారు.

మౌలిక వసతులు కల్పించండి


వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ శాంతి

అల్వాల్: అల్వాల్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్పొరేటర్ శాంతి కూకట్‌పల్లి జెడ్సీ అపూర్వ్ చౌహాన్‌కు వినతిపత్రం అందజేశారు. అల్వాల్ డివిజన్‌లోని సీసీ రోడ్లు, బాక్స్ డ్రైనేజీ ఏర్పాటు, కమ్యూనిటీహాళ్ల నిర్మాణం, పార్కుల సుందరీకరణ, శ్మశానవాటికల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్‌ను కోరామన్నారు. నాయకులు సాజిద్, యాదగిరి తదితరులున్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ


జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరుతూ మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణపురం బ్రిడ్జి మరమ్మతులు వెంటనే చేపట్టి వాహనదారులకు ఉపశమనం కల్పించాలని కోరారు. బ్రిడ్జిని విస్తరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. యాప్రాల్ జంక్షన్ అభివృద్ధి, మౌలాలి మారుతినగర్, ఆర్టీసీకాలనీ ప్రధాన రోడ్డు పనులు త్వరగా ప్రారంభించాలని విన్నవించారు.

ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకోండి

కలెక్టర్‌తో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



రామంతాపూర్/కుషాయిగూడ: మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రును బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ కలిశారు. మంగళవారం కలెక్టర్‌తో సమావేశమై జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ పథకం కింద పేదలకు ఉచిత వైద్యం అందించడం లేదని చెప్పారు. ఆరోగ్యశ్రీ కచ్చితంగా అమలు జరిగేలా డీఎంహెచ్‌ఓకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇప్పటికి చాలా బస్తీల్లో అమలుకు నోచుకోని అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. బడుగు బలహీన వర్గాలకు చేయూతనిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం నత్తనడకన నడుస్తుందన్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణే దీనికి కారణమన్నారు. ఇక ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని కోరారు. ఇళ్లు మంజూరు కాక ముందే దరఖాస్తులు స్వీకరిస్తూ ప్రైవేటు వ్యక్తులు మొదలుపెట్టిన దందాపై దృష్టి సారించి అడ్డుకట్ట వేయాలని కలెక్టర్‌ను కోరినట్లు ఎన్వీఎస్ఎస్ స్పష్టం చేశారు.

యువతి అదృశ్యం


ఉప్పల్: ఓ యువతి అదృశ్యమైన ఘటన ఉప్పల్ పోలీస్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. రామంతాపూర్ యాదయ్యహోటల్ సమీపంలో నివసించే నక్క కేశవులు చిన్న కుమార్తె నక్క కవిత అలియాస్ కొండమ్మ (20) ఈనెల 15న ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఆచూకీ కొసం వెతికినా ఫలితం లేకపోవడంతో తండ్రి సోమవారం రాత్రి ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహనీయులను స్మరించుకోవాలి

అల్వాల్: ఓల్డ్ అల్వాల్ అంబేడ్కర్‌నగర్ కాలనీలో అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం, గద్దర్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో 74 వారాలుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహత్మ జ్యోతిరావుపూలే, ప్రజా గాయకుడు గద్దర్‌ల విగ్రహాలకు జ్ఞానమాల కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీఆర్డీవో రిటైర్డ్ సైంటిస్ట్ నాగయ్య హాజరై మాట్లాడుతూ.. మహనీయులను అందరూ స్మరించుకోవాలన్నారు.

చండీహోమంతో సకల శుభాలు

రామంతాపూర్: వెంకట్‌రెడ్డినగర్‌లో శ్రీ త్రిశక్తి నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాల్లో భాగంగా మంగళవారం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య చండీహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ.. లయకు కారణమైన జగన్మాత చండీదేవిని ఆరాధించి హోమం చేస్తే విశేష కార్యసిద్ధితో పాటు దుష్ట శక్తులు దూరమై అనేక శుభాలు కలుగుతాయన్నారు. ఆలయ ప్రధాన సలహాదారు మహాదేవభట్ల లక్ష్మణప్రసాద్‌శర్మ, చైర్మన్ గడ్డం సాయికిరణ్, అధ్యక్షులు ఆవుల సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండపల్లి సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్‌గౌడ్, కోశాధికారి నవీన్‌రెడ్డి, వెంకట్‌సాయి, వెంకటేష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా శివపార్వతుల కల్యాణం


కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

కాప్రా: ఏఎస్‌రావునగర్ డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీలోని సహస్ర లింగేశ్వర స్వామి కల్యాణం వైభవంగా జరిగింది. ప్రతి ఏటా కార్తీకమాసంలో నిర్వహించే స్వామి, అమ్మవారి కల్యాణం మంగళవారం ఆలయంలో కనుల పండువగా నిర్వహించారు. ఆలయ ఆవరణ శివనామస్మరణతో మార్మోగింది. శివపార్వతుల కల్యాణోత్సవం తిలకించేందుకు ప్రజాప్రతినిధులు, స్థానికనేతలు, భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

ఉల్లాసంగా కార్తీక వనభోజనాలు

మౌలాలి: లాఫింగ్‌తోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం సఫిల్‌గూడ మినీట్యాంక్‌బండ్ ఏబీసీ లాఫింగ్ క్లబ్ సభ్యులకు, క్లబ్ సభ్యురాలు సరిత శీలం, సరిత డెంటల్ డైరెక్టర్, రాంపల్లిలోని ఓ ఫామ్‌హౌస్‌లో కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేశారు. లాఫింగ్ క్లబ్ గత 20 ఏళ్లుగా ఉదయం 6.30 నుంచి 200 మంది సభ్యులు మినీ ట్యాంక్‌బండ్‌పై వ్యాయామం చేస్తారు. క్లబ్ ప్రెసిడెంట్ వెంకటాచారి, సెక్రటరీ నాగేశ్వర్‌రావు, సుధాకర్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



మల్కాజిగిరి: డిసెంబర్ 1వ తేదీన సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే మాలల సింహగర్జనను జయప్రదం చేయాలని మాల సంఘం నేతలు పిలుపునిచ్చారు. మంగళవారం నేరెడ్‌మెట్ అంబేడ్కర్ భవన్‌లో సింహగర్జన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. నేతలు రావుల అంజయ్య, కరమ్‌చంద్‌లు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా.. ఇంకా మాలలకు అన్యాయం జరుగుతుందన్నారు. మాలలు ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈనెల 22న మల్కాజిగిరి అంబేడ్కర్ భవన్‌లో మాలల సమ్మేళనం జరుగుతుందని, ఎమ్మెల్యే వివేక్ హాజరవుతారని ప్రకటించారు. గంగాధర్‌కృష్ణ, ఉపేందర్, జ్ఞానేశ్వర్, శ్రీరాములు, సతీష్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ నేతకు ఘన నివాళి


నివాళులర్పించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోల్కం వెంకటేష్ ప్రథమ వర్ధంతి సభ మల్కాజిగిరి గాంధీపార్కులో నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హాజరై నివాళులర్పించారు. జగదీష్‌గౌడ్, పరశురామిరెడ్డి, రాముయాదవ్, శ్రీనివాస్‌గౌడ్, తుపాకుల జనార్దన్ తదితరులున్నారు.


కాంగ్రెస్ నేతలతో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి